ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముఖ రత్నంతో సమావేశవుతారు.
2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ముంబై, చెన్నై, కలకత్తా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్ విమానాశ్రయాలలో 'ఫాస్ట్ ట్రాక్ ఇమిగ్రేషన్ - విశ్వసనీయ ప్రయాణికుల కార్యక్రమం' ను ప్రారంభించనున్నారు.
3. దేశాన్ని బలహీన పరచాలని కోరుకునే శక్తులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని బీజేపీ అధ్యక్షుడు JP నద్దా ఆరోపించారు.
4. ఢిల్లీ లో జరుగుతున్న ఖోఖో ప్రపంచ కప్ పోటీలో భారత పురుషుల, మహిళల జట్లు రెండూ క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి.

---------------------------------

**SINGAPORE PREZ - VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముఖ రత్నంతో సమావేశవుతారు. షణ్ముగరత్నం ఈరోజు రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ద్రౌపదిముర్ము ఆయనకు విందును ఏర్పాటు చేయనున్నారు. సెమీ కండక్టర్లు,

పారిశ్రామిక పార్కులు, నైపుణ్యం డిజిటలీకరణ, వాణిజ్య అభివృద్ధి వంటి రంగాల్లో పరస్పర సహకారానికి భారత్ - సింగపూర్ మధ్య నిన్న చర్చలు జరిగాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్, సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నంతో నిన్న న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య, 60 ఏళ్లుగా ద్వైపాక్షిగా సంబంధాలు కొనసాగుతున్నాయని, సింగపూర్ అధ్యక్షుడి పర్యటన భారత్ - సింగపూర్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఉత్సాహాన్ని జోడిస్తుందని డాక్టర్ ఎస్ జయశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. కాగా సింగపూర్ అధ్యక్షుడు భారత్లో ఐదు రోజులపాటు పర్యటించనున్నారు. ఆయనతో పాటు ఎంపీలు, అధికారులు, ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం కూడా ఉంది. భారత్లో ఇది ఆయన తొలి పర్యటన. కాగా పర్యటనలో భాగంగా రేపు, ఎల్లుండి ఆయన ఒడిశాలో పర్యటించనున్నారు.

**NSD**

-------------------------

**NEW GOYAL-DISASTER MANAGEMENT**

అవసరమైన సమయాల్లో గ్లోబల్ సౌత్ కు భారత్ మొదటి ప్రతిస్పందనదారుగా ఉంటోందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో విపత్తు నిర్వహణపై జరిగిన ప్రపంచ స్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... వరదల నివారణ, నియంత్రణ, విపత్తులను తగ్గించడంలో భారత్ పొరుగు దేశాలకు సహాయాన్ని అందిస్తోందని అన్నారు. రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్లలో భారత సైనిక దళం చేసిన సేవలను గుర్తు చేస్తూ, భారత సైన్యం, నావిక దళం, వైమానిక దళం, కేంద్ర రాష్ట్ర రాపిడ్ యాక్షన్ దళాలు చేసిన

త్యాగాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఇటీవల కాలంలో విపత్తులను నివారించడంలో, ప్రాణ నష్ట తీవ్రతను తగ్గించడంలో భారత వాతావరణ శాఖ చేసిన కృషిని మంత్రి కొనియాడారు. గత పది ఏళ్లలో విపత్తు నిర్వహణ బడ్జెట్ ను మూడు రెట్లు పెంచామని ఆయన పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**SHAH - IMMIGRATION**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ముంబై, చెన్నై, కలకత్తా, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి, అహ్మదాబాద్ విమానాశ్రయాలలో 'ఫాస్ట్ ట్రాక్ ఇమిగ్రేషన్ - విశ్వసనీయ ప్రయాణికుల కార్యక్రమం' ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ప్రయాణికులకు ప్రపంచ స్థాయి ఇమిగ్రేషన్ సౌకర్యాలను కల్పించడంతో పాటు, అంతర్జాతీయ ప్రయాణాన్ని నిరంతరాయంగా, సురక్షితంగా మార్చడంలో తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో నమోదు చేసుకునేందుకు దరఖాస్తుదారులు ftittp.mha.gov.in పోర్టల్ లో తమ వివరాలను నింపి, అవసరమైన పత్రాలను అప్లోడ్ చేయాలని.... నమోదు చేసుకున్న వారి బయోమెట్రిక్ వివరాలను విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం లేదా వారు విమానాశ్రయం గుండా వెళ్తున్నప్పుడు సేకరిస్తామని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 21 విమానాశ్రయాలలో అమలు చేయనున్నారు. కాగా గత సంవత్సరం జూన్ లో న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, మూడవ టర్మినల్ నుంచి ఈ కార్యక్రమాన్ని హోం మంత్రి ప్రారంభించారు.

**NSD**

---------------------

**SC TOILET CONSTRUCTION**

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల ప్రాంగణాల్లో పురుషులు, స్త్రీలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించాలని, అందరికీ మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరుగుదొడ్లు కేవలం సౌకర్యపరమైన విషయం కాదని, మానవ హక్కులలో భాగమని, ఇది కనీస అవసరమని జస్టిస్ జేబీ పార్దివాల, జస్టిస్ ఆర్ మహాదేవన్ ల ధర్మాసనం పేర్కొంది. పౌరులకు జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను కల్పించే భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం సరైన పారిశుద్ధ్యాన్ని పొందడం ఒక ప్రాథమిక హక్కని అంటూ,ఈ హక్కు ప్రతి ఒక్కరికి  సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని ధర్మాసనం తెలిపింది. రాజ్యాంగంలోని 4వ భాగం ప్రకారం  ప్రజలందరికి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు నిరంతరాయంగా పని చేయాల్సిన బాధ్యత ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతం పై ఉందని జస్టిస్ పార్దివాల నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

**NSD**

**--------------------------**

**REV NADDA - RAHUL**

భారతదేశాన్ని బలహీన పరచాలని కోరుకునే శక్తులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఆరోపించారు. తాను - బిజెపి, ఆర్ఎస్ఎస్, భారత్ తో పోరాడుతున్నానని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై నడ్డా అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దురాశతో దేశ సమగ్రతపై రాజీ పడడమే కాకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము

చేస్తోందని నడ్డా ఆరోపించారు. దేశ ప్రజలు తెలివైన వారని, రాహుల్ గాంధీని, ఆయన సిద్ధాంతాలను ఎప్పుడూ తిరస్కరిస్తారని అన్నారు. బిజెపి అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండించారు. ఆయన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని ఆరోపించారు.

**NSD**

-----------------------------------

**KOCHI DIALOGUE 2025**

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రజా విధాన పరిశోధనా కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న కొచ్చి డైలాగ్ 2025 మొదటి ఎడిషన్ ను విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ రోజు కేరళలో ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భారత్ గల్ఫ్ సహకార మండలి దేశాల మధ్య సంబంధాన్ని బలపరిచేందుకు, భాగస్వామ్య సహకారాన్ని పెంపొందించేందుకు భారత దేశ లుక్ వెస్ట్ పాలసీ కార్యాచరణ ప్రజలు, శ్రేయస్సు పురోగతిపై చర్చలు జరుపుతారు. ఇందులో జీసీసీ ప్రధాన కార్యదర్శి జైసే మహ్మద్ అల్ బుదైవీ ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, విధానకర్తలు, వ్యాపారవేత్తలు ఇదర భాగస్వాములు పాల్గొంటారు.

**NSD**

-------------------------

**REV. NT. KHOKHO**

ఖోఖో ప్రపంచ కప్ 2025 పోటీలో భాగంగా నిన్న న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో భారత పురుషుల, మహిళల జట్లు అద్భుతమైన ప్రదర్శనతో క్వార్టర్ ఫైనల్స్ లో అడుగుపెట్టాయి. భారత పురుషుల జట్టు 70-38 స్కోర్ తో పెరు పైన విజయం సాధించింది. ఆధిత్య ఘున్ పూలే,

శివారెడ్డి, సచిన్ బార్గవ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అనికేత్ పోట బెస్ట్ ప్లేయర్ అవార్డును గెలుచుకోగా, రాంజీ కశ్యప్ బెస్ట్ అటాకర్ టైటిల్ ను గెలుచుకున్నారు. ఇదిలా వుండగా భారత మహిళల జట్టు 100-16 స్కోర్ తో ఇరాన్ పై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్ లోకి అడుగుపెట్టింది. ప్రియాంక ఇంగ్లే బెస్ట్ ప్లేయర్,  మీనూ బెస్ట్ డిఫెండర్  టైటిల్ గెలుచుకున్నారు.

**NSD**

-------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ నెల 19వ తేదీన ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 118వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, Newsonair మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. AIR వార్తలు, DD వార్తలు, PMO, I&B మంత్రిత్వ శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈ కార్యక్రమం ప్రసారం అవుతుంది.

**NSD**

---------------------------

**RAILWAYS MAHKUMBH**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళా వెళ్ల యాత్రికుల కోసం 349 సాధారణ రైళ్లతో  పాటు 137 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు భారత రైల్వే శాఖ తెలిపింది. 46 రోజుల పాటు జరిగే ఈ

కార్యక్రమానికి భక్తుల సౌకర్యార్థం 13 వేలకు పైగా రైళ్లను నడిపే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ శాఖ పేర్కొంది. ఇందులో 10 వేలకు పైగా సాధారణ రైళ్లు కాగా, 3 వేలకు పైగా ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. ప్రయాగ్ రాజ్ ను అనుసంధానం చేస్తూ నాలుగు వేరువేరు మార్గాలలో 500 కు పైగా రైళ్లను నడుపుతున్నట్లు కూడా రైల్వే శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**MAHAKUMBH - NETRA KUMBH**

మహా కుంభ మేళాలో ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. దృష్టిలోపంపై పోరాడేందుకు నేత్ర కుంభ్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 5 లక్షల ఓపీడీలు, 3 లక్షల కళ్ల జోళ్ల పంపిణీ, ప్రతి రోజు 10 వేల కన్సల్టేషన్ నిర్వహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.  10 ఏకరాల్లో నేత్ర కుంభ్ సెంటర్లను ఏర్పాటు చేసిన క్రమబద్ధమైన కంటి పరీక్షలను నిర్వహించనున్నారు.

**NSD**

-------------------------

**JOSHI - WHEAT PROCUREMENT**

రానున్న రబీ మార్కెటింగ్ సీజన్ 2025-26 సంవత్సరానికి గాను గోధుమల సేకరణ సంసిద్ధతను సమీక్షించేందుకు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి వర్చువల్ గా సమావేశం నిర్వహించారు.

**NSD**

-----------------------------

**SHUKLA** **MP-I**
**16.01.2025**

**SINGAPORE PREZ - VISIT**

Prime Minister Narendra Modi will meet Singapore President Tharman Shanmugaratnam in New Delhi today. Mr Shanmugaratnam will also hold discussions with President Droupadi Murmu at Rashtrapati Bhawan. President Murmu will also host a banquet in his honor.

External Affairs Minister S. Jaishankar held meeting with the visiting dignitary in New Delhi yesterday. The two leaders discussed cooperation in semiconductors, industrial parks, skilling, digitalisation and trade development. In a social media post, Dr Jaishankar said, as the two countries celebrate 60 years of bilateral relations, he is confident that Singapore's President visit will add new momentum to Índia - Singapore comprehensive strategic partnership.

President Tharman is on a five-day visit to India. He is accompanied by a high-level delegation, including ministers, members of parliament, and officials. This is his first visit to India as the President of Singapore. President Tharman will also visit Odisha on Friday and Saturday. India and Singapore have extensive cooperation based on a long tradition of friendship, trust, and mutual respect. President Tharman's visit is expected to provide further momentum to bilateral relations between the two nations.

**CB/DIWAKER/0438**

**SKS NP-I**

**15.01.2025**

**REV. NT. KHOKHO**

In the Kho Kho World Cup 2025, both the Indian men's and women's teams showcased exceptional performances to advance to the quarterfinals at the Indira Gandhi Indoor Stadium, New Delhi today. The Indian men's team secured a commanding 70-38 victory against Peru. They dominated right from Turn 1, maintaining momentum through Turn 2, thanks to outstanding contributions from **Aditya Ganpule**, Siva Reddy, and Sachin Bhargo. India continued their dominance in Turns 3 and 4, ending with a clinical 32-point win. This victory not only secured their spot in the quarterfinals but also underscored their strong title aspirations. Aniket Pote was awarded Best Player, while Ramji Kashyap won the Best Attacker title.

From the Peru squad, Geiner Vargas stood out as the Best Attacker. Reflecting on the win, Aniket said their strategies have been clear since the first match, and the team is fully focused on winning the World Cup trophy.

**(BYTE: PRIYANKA INGLE IN GNR MAIL)**

**ABHISHEK/MAIL/0057 HRS**

**GAURAV EP-I 15.01.2025**

**REV NADDA - RAHUL**

BJP President and Union Health Minister Jagat Prakash Nadda today alleged that Congress has a history of encouraging all those forces who want a weak India. Mr. Nadda objected to the alleged remarks made by Senior Congress leader Rahul Gandhi that he is fighting with the BJP, RSS, and the Indian state. Mr. Nadda alleged that Congress's greed for power meant compromising the nation's integrity and betraying the trust of the people. He said the people of the country are wise, and they will always reject Mr. Rahul Gandhi and his ideology.

**BJP spokesperson Gaurav Bhatia also attacked Mr. Gandhi over his comments. The BJP leader alleged that his comments are irresponsible.**

**(Byte - Gaurav Bhatia)**

**BYTE- https://x.com/PTI_News/status/1879456917170598031**

**Earlier, Mr Gandhi has made this alleged remarks during the inauguration of party new Headquarter building in New Delhi.**

**<><>DIPENDRA/1735 HRS**

**GAURAV EP-I**
**15.01.2025**

**SC TOILET CONSTRUCTION**

The Supreme Court today ordered the construction and availability of separate toilet facilities for males, females, PwD, and transgender persons in all court premises and tribunals across the country. A bench of Justices JB Pardiwala and R. Mahadevan said that toilets are not merely a matter of convenience, but a basic necessity which is a facet of human rights. Access to proper sanitation is recognised as a fundamental right under Article 21 of the Constitution, which guarantees the right to life and personal liberty. This right inherently includes ensuring a safe and hygienic environment for all individuals. The Apex Court said, there is a discernible duty on every

State and UT under Part IV of the Constitution to ensure a healthy environment and to continuously strive to improve public health, added Justice Pardiwala-led Bench. The apex court was hearing a writ petition in nature of a public interest litigation.

**<<<>>> SANJIO/IANS/2047 HRS**

**SHUKLA MP-I**
**16.01.2025**
**SHAH - IMMIGRATION**

Union Home Minister Amit Shah will inaugurate the ‘Fast Track Immigration - Trusted Traveller Programme' at Mumbai, Chennai, Kolkata, Bangalore, Hyderabad, Cochin and Ahmedabad airports today. This will provide world-class immigration facilities to travellers, making international travel seamless and secure.

According to the Home Ministry, applicants are required to complete online registration by filling in their details and uploading the required documents on the portal ftittp.mha.gov.in to enrol in this programme. The biometric data of registered applicants will be captured either at the Foreigners Regional Registration Office or while passing through the airport.

Registered travellers will need to scan their airline boarding pass at the e-gate, followed by scanning their passport. At both the arrival and departure points, the passenger's biometrics will be authenticated at the e-gates. Once this authentication is successful, the e-gate will automatically open, and immigration clearance will be deemed as granted.

FTI-TTP will be implemented at 21 major airports across the country. The Home Minister launched the Fast Track Immigration Trusted Traveller Program in June last year from Terminal-3 of Indira Gandhi International Airport (IGI) in New Delhi.

**CB/Bhupendra/0510**

**SHUKLA MP-I 16.01.2025**
**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani on 19th January. It will be the 118th episode of the monthly radio programme.

People can submit their ideas and suggestions for the programme

through the toll free number 1800-11-7800. People can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. Suggestions for the upcoming episode will be accepted till 17th of this month.

The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/DIPENDRA/0408**

**SHUKLA :: ANJALI MP-I**
**16.01.2025**
**KOCHI DIALOGUE 2025**

In Kerala, Minister of State for External Affairs, Kirti Vardhan Singh will inaugurate the first edition of the "Kochi Dialogue 2025" organised by the Ministry of External Affairs in association with the Centre for Public Policy Research in Kochi this evening.

The 2-day track 1.5 diplomacy dialogue will focus on "India's Look West Policy in Action: People, Prosperity and Progress", to foster partnerships and collaborations to strengthen relations between India and the Gulf Cooperation Council countries.

The Secretary General of the GCC, Jasem Mohamed Al-Budaiwi will deliver the special address at the Kochi Dialogue.

The event will bring together key diplomats, government officials, policy makers, business leaders and other stakeholders to forge action-oriented partnerships. The Dialogue will focus on trade, economy, maritime strategic partnerships, education, diaspora and energy cooperation among other things.

**RAJ MOHAN/KOCHI/MAIL/0350**

**GAURAV EP-I**
**15.01.2025**
**RAILWAYS MAHKUMBH**

Indian Railways has operated 137 Kumbh special trains besides 349 regular trains to help devotees reach Prayagraj on the third day of the ongoing Mahakumbh. Indian Railways said it is planning to operate more than thirteen thousand trains during the 46-day-long Mahakumbh for the convenience of devotees. Out of these trains, more than ten thousand are regular trains and over three thousand are special trains. The Railways also said that it is operating more than five hundred trains on four different routes through a ring rail connecting Prayagraj. It added that 17 new permanent Yatri Ashrayas have been added, bringing the total number of Yatri Ashrayas at railway stations to 28, boosting the holding capacity to more than one lakh ten thousand. Besides, the Railways has also strengthened security for the ongoing Mahakumbh with the deployment of 5,900 security personnel, 764 new CCTV cameras, and drone surveillance.

**BHANU/2040 HRS**

**SHUKLA** **MP-I**

**16.01.2025**

**MAHAKUMBH - NETRA KUMBH**

Special attention is being given to healthcare in Mahakumbh 2025 which is underway in Prayagraj. A remarkable highlight of the Maha Kumbh's healthcare efforts is the Netra Kumbh (Eye Fair), an initiative aimed at combating vision impairment. A report:

***The event's ambitious target includes conducting five lakh OPDs, distributing three lakh eyeglasses, with a daily goal of 10 thousand consultations. Covering 10 acres, the Netra Kumbh boasts 11 hangars, where pilgrims undergo systematic eye examinations. After registration, they meet doctors in chambers equipped with four specialists and ten optometrists each.***

***Talking to Akashvani News, Organising Committee Member of Netra Kumbh, Dr Ranjan Bajpai said, a team of 40 eye***

***specialists and 100 optometrists are conducting eye checkups at the Netra Kumbh and giving consultations to patients. He said, all services given at Netra Kumbh is free of cost.***

**(S/B - DR RANJAN BAJPAI)**

**ANUPAM/ANAND/PRAYAGRAJ/0400**

**GAURAV EP-I**
**15-01-2025**
**JOSHI - WHEAT PROCUREMENT**

Consumer Affairs, Food and Public Distribution Minister Pralhad Joshi today held a virtual meeting with the Food Ministers of five states to review the preparedness for wheat procurement in the ensuing Rabi Marketing Season 2025-26. These states are Uttar Pradesh, Madhya Pradesh, Bihar, Gujarat, and Rajasthan. During the meeting, Mr. Joshi emphasized that these states have good potential for wheat procurement and can contribute substantially to the central pool, which is vital for the food security of the nation. The Food Ministers of these states were requested to devote personal attention to the preparations as well as subsequent procurement operations.

**<><>DIPENDRA/2014 HRS**

**GAURAV EP-I**
**15-01-2025**

**NEW GOYAL-DISASTER MANAGEMENT**

Commerce and Industry Minister Piyush Goyal today said that India is the first responder for the Global South in times of need. Addressing the World Congress on Disaster Management in New Delhi, Mr. Goyal stated that India is known for providing disaster management assistance to neighboring countries in flood prevention, flood control, and in mitigating other disasters. Referring to the contribution of the armed forces in rescue and relief operations, Mr. Goyal highlighted the sacrifices made by the Army, Navy, Air Force, and the Central and State Rapid Action Forces. He praised the Indian Meteorological Department (IMD) for its efforts in disaster prevention and in reducing the magnitude of casualties in recent times. He also mentioned that the budget for disaster relief has been

increased threefold in the last ten years. The minister also added that during COVID-19, India provided free vaccines to over 100 countries through the 'Vaccine Maitri' humanitarian initiative.

**<><><>PRIYA/1905 HRS**